**Press Clippings**

# రూ. 40 కోట్లతో మంచినీటి ప్రాజెక్టు

- రూపకల్పనకు ఆర్‌వీ అసోసియేట్స్‌కు బాధ్యతలు
- 80 వేల మందికి నీటి సరఫరా
- ప్రముఖుల అభిప్రాయాల సేకరణ
- ప్రాజెక్టు కన్సల్టెన్సీ వివరణ (ప్రజెంటేషన్)

పలాస,న్యూస్‌లైన్: పలాస కాశీబుగ్గ పట్టణ ప్రజల దాహార్తిని తీర్చడానికి ప్రభుత్వం ట్యాంకు ముందుకు వచ్చింది. రాష్ట్ర మున్సిపాలిటీ డెవలప్‌మెంటు ప్రాజెక్టు ఆధ్వర్యంలో రూ.40 కోట్లు నిధులను మంజూరు చేసింది. మంచినీటి ప్రాజెక్టుకు రూపకల్పన చేయడానికి ఆర్‌వీ అసోసియేట్స్‌కు బాధ్యతలు అప్పగించారు. ఈ ప్రాజెక్టు నిర్మాణంపై ఆర్‌వీ అసోసియేట్స్ కన్సల్టెన్సీ టీమ్ లీడరు కేవీఎస్ ప్రసాద్ స్థానిక మున్సిపల్ కార్యాలయంలో శనివారం ప్రజాభిప్రాయాలను సేకరించారు. ఈ సందర్భంగా కన్సల్టెన్సీ అసోసియేట్స్ ఉపాధ్యక్షుడు, నిపుణుడు సీహెచ్. రమేష్‌నాయుడు ప్రాజెక్టును వివరించారు. మున్సిపాలిటీలో ఉన్న నీటి వనరులు ప్రజలకు సరిపోవన్నారు. జగన్నాథసాగరంలోని రెండు మంచినీటి బావుల ద్వారా కాశీబుగ్గ పట్టణ ప్రజలకు తప్ప మిగిలిన ప్రాంతాలకు నీరు అందడం లేదన్నారు. అలాగే పలాసలోని ప్రభుత్వ జూనియర్ కళాశాల వద్ద నిర్మించిన ఓవరుహెడ్ ట్యాంకుకు పైపులైను కనెక్షన్ లేదని చెప్పారు. కోసంగిపురం, పారసంబ ప్రాంతాల్లో మంచినీటి బావులు, బోర్లు ఉన్నాయని శాశ్వతంగా వాటిని ఉపయోగించుకోవడానికి మున్సిపాలిటీ మొత్తం పైపులైను అనుసంధానం చేయాల్సిన అవసరం ఉందన్నారు. అలా ఉండగా రేగులపాడు గ్రామం వద్ద నిర్మిస్తున్న ఆఫ్‌షోర్ రిజర్వాయర్ నుంచి పైపులైను ద్వారా మున్సిపాలిటీకి నీటి సరఫరా చేయడానికి ప్రణాళిక రూపొందించామని చెప్పారు. మరో 30 ఏళ్ల వరకు ప్రజలకు మంచినీటి సరఫరా చేసేందుకు వీలుగా ప్రాజెక్టుకు రూపొందిస్తున్నామని చెప్పారు. ప్రస్తుతం నీటి సమస్య తీవ్రంగా ఉందన్నారు. పదేళ్లలో లక్ష జనాభా దాటుతుందని, దీనిని దృష్టిలో పెట్టుకుని ప్రాజెక్టును రూపొందించుకోవాలన్నారు. ప్రస్తుత పైప్‌లైన్ నిర్మాణం బాగులేదన్నారు. ఎత్తు పల్లాల వద్ద ఒకే స్థాయిలో పైపులైన్ వేయడం వల్ల ఎత్తులో ఉన్న ప్రాంతాలకు నీరు అందడం లేదని చెప్పారు. సూదికొండ కాలనీలో మూడు వేల మంది నివసిస్తున్నారని, అక్కడ వేసవిలో ట్యాంకుల ద్వారా నీటి సరఫరా చేయడం తప్ప శాశ్వత పరిష్కారం లేదన్నారు. శాంతినగర్‌లో ఉప్పునీటితో ప్రజలు కష్టాలు ఎదుర్కొంటున్నారని చెప్పారు. ఒక వ్యక్తికి 40 లీటర్ల నీటిని ఇచ్చేందుకు ప్రాజెక్టును రూపొందించారని, అది చాలదని చెప్పారు. రోజుకు ఒక్కొక్కరికి 135 లీటర్లు అవసరం ఉంటుందని అంచనాతో ప్రాజెక్టును రూపొందిస్తున్నామని రమేష్‌నాయుడు చెప్పారు. ఈ సమావేశంలో మాజీ ఎంపీ డాక్టర్ కణితి విశ్వనాథం, మున్సిపల్ వైస్‌చైర్మన్ కోత్ని లక్ష్మి, పలాస వైశ్య సంక్షేమ సంఘం అధ్యక్షుడు మల్లా భాస్కరరావు, లక్కా గిరిబాబు, తంగుడు నాగేశ్వరరావు, దువ్వాడ శ్రీకాంత్, కో-ఆప్షన్ సభ్యుడు కోత్ని దుర్గాప్రసాద్, మల్లా రామయ్య, వజ్జ గంగాభవాని, రోణంకి శాంతకుమారి తదితరులు తమ అభిప్రాయాలను వెల్లడించారు.



ప్రాజెక్టును వివరిస్తున్న ప్రతినిధి రమేష్‌నాయుడు



పాల్గొన్న ప్రజాప్రతినిధులు, ప్రముఖులు

**Press Clippings**

ఈనాడు తే 10/11/2010 దీ

# రూ.2 కోట్లతో ట్యాంకుల నిర్మాణం

పలాస, న్యూస్‌టుడే: పలాస- కాశీబుగ్గ పురపాలక సంఘంలో శాశ్వత మంచినీటి ప్రాజెక్టు కోసం ఆర్.వి.అసోసియేట్స్ ఆధ్వర్యంలో సర్వేకు శ్రీకారం చుట్టారు. పురపాలక సంఘంలో రూ.2.90 లక్షలతో మూడు ట్యాంకుల నిర్మాణానికి స్థల పరిశీలన మంగళవారం జరిపారు. పలాస మండలం రేగులపాడు వద్ద ఆఫ్‌షోర్ జలాశయం ద్వారా జగన్నాథసాగరం వరకు నీటిని మళ్లించి అక్కడ నుంచి సూదికొండపై రూ.80 లక్షలతో 500, 130 కిలోలీటర్ల సామర్థ్యంతో రెండు ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నారు. తాళభద్ర వద్ద రూ.60 లక్షలతో 500 కిలో లీటర్లు, కాశీబుగ్గ రోడ్డు, భవనాలశాఖ అతిథిగృహం వద్ద రూ.90 లక్షలతో 1800 కిలోలీటర్ల సామర్థ్యం గల ట్యాంకుల నిర్మాణం చేపట్టనున్నారు. జంట పట్టణాల్లోని అన్ని వార్డులకు నీటిసరఫరా చేసేందుకు ప్రతిపాదన చేపట్టారు. హైదరాబాద్ ఆర్.వి.అసోసియేట్స్ సంస్థకు చెందిన ఉపాధ్యక్షుడు రమేష్‌నాయుడు స్థలాలను పరిశీలించారు. సూదికొండపై ఏర్పాటు పురపాలక పరిధిలో నీటి సరఫరా సక్రమంగా జరిగే అవకాశముంటుందని సంతృప్తి వ్యక్తం చేశారు. ఆయనతోపాటుగా ప్రజారోగ్యశాఖ ఏఈ డి.మురళీకృష్ణ, కౌన్సిలర్ డి.శ్రీధర్, కో-ఆప్షన్ సభ్యుడు కె.దుర్గాప్రసాద్ ఉన్నారు.



సూదికొండ వద్ద ట్యాంకు నిర్మాణం కోసం స్థల పరిశీలన చేస్తున్న అధికారుల బృందం

నిని పలాస ప్రభుత్వాసుపత్రికి తరలించారు. వజ్రపుకొ

## బాధితులకు బియ్యం పంపిణీ

వజ్రపుకొత్తూరు: ఇటీవల వర్షాలకు నష్టపోయిన 36 కుటుంబాలకు 20 కిలోల చొప్పున బియ్యం పంపిణీ చేసినట్లు తహశీల్దార్ తవిటయ్య తెలిపారు. మండలంలో 39 ఇళ్లు పూర్తిస్థాయిలోను, 105 పాక్షికంగాను దెబ్బతిన్నాయన్నారు. 1493 ఎకరాల పంట పొలాలకు వర్షాలు కారణంగా నష్టం వాటిల్లినట్లు చెప్పారు. లింగాలపాడు, పెద్దబాడాం, డోకులపాడు, గుల్లలపాడు, తేరపల్లి, నగరంపల్లి గ్రామాల్లో ఎనిమిది చెరువులకు సుమారు పది నుంచి 45 మీటర్ల మేరకు గండ్లు పడినట్లు తెలిపారు. పూర్తిస్థాయి నివేదిక కోసం వ్యవసాయ, రెవెన్యూ అధికారులతో కలిపి ఏడు బృందాలను ఏర్పాటు చేశామన్నారు. ఆయనతోపాటు డిప్యూటీ తహశీల్దార్ కె.పాపారావు ఉన్నారు.

## కొబ్బరి చెట్టు కూలి మేకల మృతి

గొల్లజగన్నాథపురం, (పూండి) న్యూస్‌టుడే: వజ్రపుకొత్తూరు మండలం గొల్లజగన్నాథపురంలో జోగ దుర్యోధనకు చెందిన ఐదు మేకలపై కొబ్బరి చెట్టు కూలడంతో అక్కడికక్కడే మృతిచెందాయి.